
గంభీరావుపేట: దమ్మన్నపేటలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నేతలు


ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, నాయకులు


ముస్తాబాద్: సదస్సులో పాల్గొన్న ముస్తాబాద్ మహిళా నేతలు

# పదేళ్లలో పదింతల అభివృద్ధి

- మంత్రి కేటీఆర్‌ను మళ్లీ ఆశీర్వదిద్దాం
- గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారం



ఎల్లారెడ్డిపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు

గంభీరావుపేట, అక్టోబర్ 29: 70 ఏళ్లలో జరగని అభివృద్ధిని పదేళ్లలో పదింతలు చేసిన బీఆర్ఎస్‌ను తిరిగి ఆశీర్వదిద్దామని సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్ కోరారు. మండలంలోని జగదాంబ తండా, దమ్మన్నపేట, నాగంపేట, పొన్నాలపల్లె, లక్ష్మీపూర్‌తండాలో ఆదివారం నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి తిరిగి వారికి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, ఆర్‌బీఎస్ చైర్మన్ రాజేందర్, ఎంపీటీసీ నాగభూషణం, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, కమ్మరి రాజారాం, గోగు లింగంయాదవ్, గంద్యాడపు రాజు, శేఖర్‌గౌడ్, నాగరాజుగౌడ్, వేణు, కరువారి శంకర్, శివయ్య, రాజునాయక్, రాజిరెడ్డి, చేరాల వెంకటస్వామిగౌడ్, దోమకొండ ఎల్లం, చెవుల మల్లేశం, వెంకటేశ్‌గౌడ్, అంబర్‌సింగ్, సంజీవ్, రాజిరెడ్డి, పొన్నాల నారాయణ, తదితరులు ఉన్నారు.

- ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 29: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేశారు. జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, అల్మాస్‌పూర్, గుంటపల్లి చెరువుతండాలో ప్రచారం చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, మాజీ చైర్మన్లు అందె సుభాష్, గుళ్లపల్లి నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు పందిళ్ల నాగరాణి, ఎనగందుల అనసూయ, నాయకులు పందిళ్ల పరశురాములు, ఎడ్ల సందీప్, సల్మాన్, గడ్డం వెంకటేశ్, నంది కిషన్, అఫ్సరున్నీసా, మంజుల, గడ్డం లావణ్య, నేవూరి వెంకటనర్సింహారెడ్డి, ఎనగందుల నర్సింహులు, దొనుకుల కళ్యాణ్, చందనం శివ, ఎడ్ల లక్ష్మణ్, మీసం రాజం, రమేశ్, భాస్కర్ ఉన్నారు.

ముస్తాబాద్, అక్టోబర్ 29: తెలంగాణ ఏర్పాటు అనంతరం మహిళలకు ప్రాధాన్యత కల్పించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా పని చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో మహిళా శక్తిని మరో సారి నిరుపిస్తామని మండల బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు దబ్బెడ రేణుక పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహిం చిన మహిళా నాయకురాళ్ల సమావేశానికి హాజరై మాట్లాడారు. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ పేదలకు అందించే పథకాలు మహిళల పేర్లపై ఇవ్వడం, రేషన్‌కార్డులు, రుణాలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సబ్సిడీ రుణాలతో పాటు పలు సంక్షేమ పథకాలు మహిళల పేర్లపై ఇవ్వడం సంతోషకరమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా మహిళకు అండగా నిలిచిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు అండగా నిలిచి రాబోయే ఎన్నికల్లో మంత్రి కేటీఆర్‌ను ఆఖండ మోజార్టీతో గెలిపిస్తామని అందుకు ప్రతి మహిళతో సమష్టిగా పనిచేసి మెజార్టే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. ఇక్కడ దబ్బెడ రేణుక, మట్టరాణి, కుర్ర సావిత్రి, మండల మహిళా నాయకురాళ్లు ఉన్నారు.

## కేటీఆర్ వెంటే ఉంటాం


హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు నవాజ్

ముస్తాబాద్, అక్టోబర్ 29: మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన యుత్ ఐకాన్ మంత్రి కేటీఆర్‌కు రానున్న ఎన్నికల్లో ముందుండి ప్రచారం చేస్తామని ఆయన గెలుపు తమగెలుపుగా భావించి గడపగడపకు ప్రభుత్వ పథకాలు తెలియచేయడమే లక్ష్యంగా పని చేస్తామని మంత్రి కేటీఆర్‌కు ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు విన్నవించారు. మంత్రి కేటీఆర్‌ను హైదారాబాద్‌లో ఆదివారం మండలంలోని 20 మంది యువకులు వివిధ వాహనాల్లో వెళ్లి మంత్రిని కలిసినట్లు నవాజ తెలిపారు. మండలంలో మంత్రి కేటీఆర్ గెలుపుతో పాటు భారీ మెజార్టీ వచ్చే విధంగా పార్టీ అనుసరిం చాల్సిన కార్యక్రమాలను అమలు చేశామన్నారు. పని చేసే నాయకుడి కాపాడుకోవాలసిన బాధ్యత మండలంలోని అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస పేదల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని ఓటర్లను కోరుతామన్నారు. ఇక్కడ మండల యుత్ విభాగం నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి షాక్

- పట్టణ ఉపాధ్యక్షుడు కొండా ప్రతాప్ పదవీతో పాటు సభ్యత్వానికి రాజీనామా



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొండా ప్రతాప్

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 29: సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ కి భారీ షాక్ తగిలింది. స్థానికులకు అసెంబ్లీ టికెట్ కేటాయించకపోవడంతో ఆ పార్టీ నాయకుడు పట్టణ ఉపాధ్యక్షుడు కొండా ప్రతాప్ నిరసన గళమెత్తారు. ఈ మేరకు ఆదివారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 20ఏళ్లుగా కాంగ్రెస్‌లో తాను పని చేస్తున్నానని తెలిపారు. పార్టీ ఏ పిలుపునిచ్చినా ముందుండి పోరాటం చేశామని చెప్పారు. చాలా కాలంగా స్థానికుడికే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని నాయకులను కోరామన్నారు. స్పందన రాకపోగా స్థానికులకు కష్టం వస్తే చెప్పుకోవడానికి వీలు లేకుండా స్థానికేతరులకు టికెట్ ఇస్తున్నారని వాపోయారు. ఈ విషయంలో తాము మనస్థాపానికి గురైనట్లు పేర్కొన్నారు. ఈ కారణంగా తాను ఉపాధ్యక్ష పదవితో పాటు సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే పట్టణాధ్యక్షుడికి రాజీనామా పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## పారదర్శక ఎన్నికల నిర్వహణకే ఫ్లాగ్ మార్చ్

- సిరిసిల్ల టౌన్ సీఐ ఉపేందర్
- పట్టణంలోని పలు వాడల్లో బీఎస్ఎఫ్,పోలీసుల కవాతు

తెలంగాణ చౌక్, అక్టోబర్ 29: రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్‌లు ఎల్లవేళలా తోడుంటారని పట్టణ టౌన్ సీఐ ఉపేందర్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలు వాడల్లో పోలీస్, బీఎస్ఎఫ్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి, మాట్లాడారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో సిరిసిల్ల పట్టణంలోని పెద్దబజార్, రాళ్ళబావి, శాంతినగర్, సిదార్థనగర్, అంబేద్కర్‌నగర్, విద్యానగర్, గీతానగర్ మీదుగా పట్టణ పోలీస్ స్టేషన్ వరకు బీఎస్ఎఫ్ బలాగాలు, పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు పేర్కొనారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంతో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్ర పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో బీఎస్ఎఫ్ సిబ్బంది విధులు నిర్వహిస్తుందన్నారు. ఇక్కడ ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది, బీఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న సిరిసిల్ల టౌన్ సీఐ ఉపేందర్, ఎస్ఐ రాజు

## కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని.. అరుణాచల గిరి ప్రదక్షిణ



అరుణాచలంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీతో బీఆర్ఎస్ యూత్ నాయకులు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 29: బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావాలని, కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని తంగళ్లపల్లి మండలానికి చెందిన యూత్ నాయకులు అరుణాచల క్షేత్రంలో పౌర్ణమి రోజున గిరి ప్రదక్షణ చేశారు. 14 కిలోమీటర్ల గిరిప్రదక్షిణ చేసి మంత్రి కేటీఆర్‌కు భారీ మెజార్టీ రావాలని వేడుకున్నారు. అన్ని రంగాల్లో కేసీఆర్ సర్కారు ఆదర్శంగా నిలిచిందని, మరోసారి ఆశీర్వదించాలని పూజలు చేశారు. ఇక్కడ తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ తాజొద్దీన్, చిన్నలింగాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ యూత్ లీడర్ బొలవేని ఎల్లంయాదవ్, జిల్లెల్లకు చెందిన కుడుతుల తిరుపతియాదవ్, ఉన్నారు.